## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 34 శుక్రవారం, మే 3, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8

# కొమురెల్లి మల్లన్న సాక్షిగా

# రుణమాఫీ అమలు

### హరీశ్‌రావుతో రాజీనామా చేయించి
### సిద్దిపేటలో కొత్త ఎమ్మెల్యేను గెలిపిస్తా
### దుబ్బాకకు రఘునందన్ తెచ్చింది గాడిద గుడ్డే
### మొన్న కేసీఆర్‌కు బై చెప్పాం.. ఇక మోదీకి..!
### సిద్దిపేట, ఆసిఫాబాద్, కుత్బుల్లాపూర్
### సభలు, రోడ్‌షోలలో సీఎం రేవంత్‌రెడ్డి



నలభై ఏళ్ల నుంచి సిద్దిపేట నియోజకవర్గాన్ని మామ అల్లుడు పాపాల భైరవుల్లాగా పట్టి పీడిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ నేతలు కేసీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు గుప్పించారు. ఏనుగులు తినే మామ పోతాపోతా పీనుగులను తినే అల్లుడిని తెచ్చి పెట్టిండని ఎద్దేవా చేశారు. మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా గురువారం రాత్రి సిద్దిపేటలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. అరుంధతి సినిమాలో బొమ్మాళిలాగా సిద్దిపేటను పట్టిపీడిస్తున్న బ్రహ్మారాక్షసుల నుంచి విముక్తి కలిగించడానికే ఈ గడ్డ మీద అడుగుపెట్టానని చెప్పారు. 1980లో మెదక్ నుంచి ఇందిరాగాం?ధీని గెలిపించిన ఘనత ఇక్కడి ప్రజలదేనని గుర్తు చేశారు. అందుకు కృతజ్ఞతగా ఇందిర హయాంలో ఈ ప్రాంతాన్ని పారిశ్రామికంగా తీర్చిదిద్దారన్నారు. ఇప్పుడు ఇదే నియోజకవర్గం నుంచి బీసీ యువకుడికి అవకాశం కల్పించామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీసీలకు పెద్దపీట వేశామని, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖలకు మంత్రి పదవులు ఇచ్చామని, 16 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దొరల గడీలను బద్దలు కొట్టాలంటే కాంగ్రెసకు ఓటు వేయాలని, లేదంటే బానిస బతుకులు తప్పవని పిలుపునిచ్చారు. ఎక్కడి నుంచో వచ్చిన వెంకట్రామారెడ్డి (బీఆర్‌ఎస్ అభ్యర్థి) చరిత్ర మీకు తెలియదా అని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ పార్టీ డిపాజిట్ గల్లంతు చేయాలని సూచించారు. వాడుపోతే వీడు, వీడుపోతే వాడు అన్నట్లుగా ఒకరుపోతే ఒకరు ఈ ప్రాంతంలో ఆధిపత్యం చెలాయిస్తున్నారని.. చంద్రశేఖర్‌రావు, రఘునందన్‌రావు, హరీశ్‌రావు, తారకరామారావు అందరూ ఒక్కటేనని రేవంత్ విమర్శించారు. 'ఆ రావు అయినా.. ఈ రావు అయినా ఏ రాయి అయితే ఏమిటి తల పగలగొట్టుకోవడానికి? ఈ 'రావు'లు మనకు అవసరమా? అందుకే బీసీ బిడ్డకు ఓట్లు వేసి గెలిపించాలి. గెలిపిస్తే ముదిరాజ్‌కు మంత్రి పదవి ఇస్తా. బీసీ–డీ నుంచి బీసీ–ఏకు ముదిరాజుల సామాజికవర్గాన్ని మార్చుతా' అని హామీ ఇచ్చారు. యూపీఏ పదేళ్ల పాలనలో తెలంగాణకు అనేక ప్రాజెక్టులు, విద్యా సంస్థలు అందిస్తే.. మోదీ పదేళ్ల పాలనలో గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చారని దుయ్యబట్టారు. దుబ్బాకలో కూడా రఘునందన్‌రావు (బీజేపీ అభ్యర్థి) వేల కోట్ల నిధులు తెస్తానని చెప్పి, గాడిదగుడ్డు ఇచ్చారని ఎద్దేవా చేశారు.



## ఫోన్ ట్యాపింగ్‌లో రేవంత్, హరీష్ కూడా బాధితులే: బండి సంజయ్

కరీంనగర్: సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని సంచలన కామెంట్స్ చేశారు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్. ఫోన్ ట్యాపింగ్‌లో తాను, సీఎం రేవంత్, హరీష్ రావు కూడా బాధితులేనని ఆసక్తికర కామెంట్స్ చేశారు. కాగా, బండి సంజయ్ గురువారం మీడియాతో మాట్లాడుతూ..'ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కలిసి చర్చలో లేకుండా డైవర్ట్ చేశాయి. సిరిసిల్ల కేంద్రంగా ఫోన్ ట్యాపింగ్ జరిగింది. ఫోన్ ట్యాపింగ్ కేసును నీరు కార్చడానికి కరీంనగర్‌కు చెందిన మంత్రి ప్రయత్నం చేస్తున్నారు. అధికారులకు ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన అవసరం లేదు. రాధాకిషన్ రావు చెప్పిన అంశాలను పోలీసులు రికార్డు చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు రాధాకిషన్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో నేను కూడా బాధితుడినే, నాతో పాటు రేవంత్, హరీష్ రావు కూడా బాధితులే. కరీంనగర్‌లో ప్రతిమ హోటల్‌లో 341 గదిలో ఉండి రాధా కిషన్ రావు ఫోన్ ట్యాపింగ్ చేశారు. ?ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావు ఇంట్లో ఫోన్ ట్యాపింగ్ తతంగం అంతా జరిగింది. ఇప్పుడు కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి రాజేందర్ రావు వ్యవహారాలన్నీ అశోక్ రావు చూస్తున్నారు. రాజేందర్ రావుకు కాంగ్రెస్ టికెట్ రావడానికి ప్రధాన కారణం మాజీ ఇంటలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు. కరీంనగర్ మంత్రి ద్వారా మధ్యవర్తిత్వం వర్తించారు. కోట్ల రూపాయల నిధులు చేతులు మారాయి. జాతీయ స్థాయి కాంగ్రెస్ నేతలకు కూడా పైసలు ఇచ్చారు. ప్రభాకర్ రావు వియ్యంకుడు అశోక్ రావును ఇతర మంత్రుల దగ్గరకు తీసుకొని వెళ్ళారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కేసీఆర్ కొడుక్కు తెలియకుండానే సిరిసిల్లను ఫోన్ ట్యాపింగ్ కేంద్రంగా పెట్టుకున్నారా?. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తోంది. అమెరికాలో అశోక్ రావు కూతురు ఇంట్లో ప్రభాకర్ రావు ఉంటున్నారు. ఇక్కడ అశోక్ రావు ఇంట్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉంటున్నారు.



## విద్యార్థులకు ఇబ్బంది లేని పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని మళ్లీ అమల్లోకి తెస్తాం: నారా లోకేశ్

విద్యా దీవెన, వసతి దీవెన పథకాలను తీసుకొచ్చి విద్యార్థులను ముఖ్యమంత్రి జగన్ చాలా ఇబ్బంది పెడుతున్నారని టీడీపీ యువనేత నారా లోకేశ్ మండిపడ్డారు. గతంలో ప్రభుత్వాలు డబ్బులను నేరుగా కాలేజీ అకౌంట్లలో వేసేవని... అప్పుడు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని అన్నారు. జగన్ కావాలనే కొత్త విధానాలను తీసుకు రావడంతో... విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. తాను పాదయాత్ర చేస్తున్నప్పుడు బస్ డ్రైవర్ ఒకరు తనను కలిశారని... రూ. 1.80 వేలు కాలేజీకి కట్టి తన కూతురు సర్టిఫికెట్లు తీసుకెళ్తున్నానని... తన మాదిరే ఎందరో తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని... ఫీజు రీయింబర్స్ మెంట్ పాత విధానాన్నే అమలు చేయాలని తనను కోరారని చెప్పారు. మేనిఫెస్టోలో కూడా దాన్ని పెట్టామని... ఫీజు రీయింబర్స్ మెంట్ పాత విధానాన్ని అమలు చేసే బాధ్యతను టీడీపీ, జనసేన ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేని పాత ఫీజు రీయింబర్స్ మెంట్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పారు.

## రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డికి సరైన మొగుడు దొరికాడు: చంద్రబాబు



అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఏర్పాటు చేసిన ప్రజాగళం సభకు టీడీపీ అధినేత చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ... కూటమి అభ్యర్థి, బీజేపీ నేత నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేతిలో రాజంపేట వైసీపీ ఎంపీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమైందని అన్నారు. ఇక్కడ శ్రీకాంత్ రెడ్డి ఎగిరెగిరి పడ్డాడు కానీ, సరైన మొగుడు దొరికాడు అంటూ పక్కనే ఉన్న రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భుజం తట్టారు. శ్రీకాంత్ రెడ్డికి రాంప్రసాద్ రెడ్డి సరైన ప్రత్యర్థి అని అభివర్ణించారు. ఈ నెల 13వ తారీఖు మార్పుకు నాంది, గెలుపునకు పునాది అని అన్నారు. "సైకో జగన్ ముఖ్యమంత్రి అయ్యాడు... రాయచోటికి ఏమైనా పనులు చేశాడా? కడపలో స్టీల్ ఫ్యాక్టరీ వచ్చిందా? సొంత జిల్లాలో రైతుకు ఒక చిన్న పని, కనీసం ఒక సాగునీటి ప్రాజెక్టు అయినా పూర్తి చేశాడా? కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి మేలు చేశారు. ఆయన కేంద్రంలో కూడా పలుకుబడి ఉన్న వ్యక్తి. ఆయన గెలిస్తే ఈ ప్రాంతానికి న్యాయం జరుగుతుంది. సీఎం సొంత జిల్లాలోనే కరవు ఉన్నా, ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. అధికారులు వెళ్లి... జిల్లాలో కరవు ఉంది సార్ అంటే... మీ మొహం... నా జిల్లాలో కరవు ఎక్కడుంది? అని చెప్పిన సిగ్గులేని ముఖ్యమంత్రి, ప్రజలంటే లెక్కలేని వ్యక్తి ఈ జగన్ మోహన్ రెడ్డి. జగన్ మోహన్ రెడ్డి 99 శాతం మేనిఫెస్టో అమలు చేశానని చెప్పుకుంటున్నాడు. కానీ, 99 శాతం అమలు చేయలేదు. మేనిఫెస్టో అమలులో అతడికి గుండు సున్నా మార్కులు. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా, ప్రజల ఆదాయం ఏమైనా పెరిగిందా? ఇంకెందుకీ చేతకాని ప్రభుత్వం? ఇది ఒక కోతల ప్రభుత్వం. పెట్రోల్, డీజిల్ ధరలు, కరెంటు చార్జీలు పెరిగాయి. మద్యం ఆదాయంలో అధికభాగం ఆయనకే వెళుతోంది... ఏ కొద్దిమొత్తంలోనూ ఖజానాకు చేరుతోంది. ప్రజలు ఆనందంగా ఉన్నారని ఈ ముఖ్యమంత్రి అబద్ధాలు చెబుతున్నాడు. ఈ రాయచోటి నుంచి ముఖ్యమంత్రిని కొన్ని ప్రశ్నలు అడుగుతున్నా. మద్యాన్ని నిషేధించిన తర్వాతే ఓటు అడుగుతానన్నాడా, లేదా? మాట నిలబెట్టుకోకుండా, ఓటు అడిగే హక్కు నీకు లేదు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానన్నాడా, లేదా? పీఆర్సీ అమలు చేస్తానన్నాడా, లేదా? మధ్యంతర ఊరట కలిగిస్తానన్నాడా, లేదా? ఆ హామీ ఇచ్చి ఇప్పటికి ఎన్ని వారాలు గడిచిపోయాయో! జాబ్ క్యాలెండర్ ఇస్తానన్నాడా, లేదా? డీఎస్సీ పెడతానన్నాడా, లేదా? మళ్లీ జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలి. రాష్ట్రాన్ని గంజాయి మయం చేసిన దుర్మార్గుడు ఈ జగన్. జర్నలిస్టులకు, ఉద్యోగస్తులకు ఇళ్లు కట్టిస్తానన్నాడు... కట్టించాడా? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వం పనుల్లో 50 శాతం రిజర్వేషన్ అన్నాడు... ఇచ్చాడా? ఇలాంటి అబద్ధాల కోరు ఈ ముఖ్యమంత్రి.



## మరో 11 రోజుల్లో ఎన్నికలు...

### వైసీపీ కొత్తగా చేపట్టిన కార్యక్రమం ఇదే!

గడప గడపకు మన ప్రభుత్వం, సిద్ధం, మేమంతా సిద్ధం వంటి కార్యక్రమాలను తీసుకువచ్చిన వైసీపీ... మరో 11 రోజుల్లో ఎన్నికలు రానుండగా కొత్త కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమం పేరు... 'కలలు నిజం చేయడానికి.... జగన్ కోసం సిద్ధం'. ఇప్పటికే దీనికి సంబంధించిన హోర్డింగ్ లు, పోస్టర్లు రాష్ట్రవ్యాప్తంగా దర్శనమిస్తున్నాయి. ఇటీవల సీఎం జగన్ వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం తెలిసిందే. ఈ మేనిఫెస్టోను ప్రతి ఇంటికీ చేరవేయడమే 'జగన్ కోసం సిద్ధం' కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. ప్రజలే తమ స్టార్ క్యాంపెయినర్లని ఇటీవల సభల్లో తరచుగా చెబుతున్న సీఎం జగన్... ఈ కార్యక్రమం ద్వారా ప్రజలను కూడా తమ ప్రచార పర్వంలో భాగం చేయనున్నారు.



## పాపన్నపేటలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం

జన సముద్రం న్యూస్, మే 2 (పాపన్నపేట) పాపన్నపేట గ్రామంలోగురువారం నాడు పాపన్నపేటలో మాజీ ఎమ్మెల్యేపద్మ దేవేందర్ రెడ్డి ఇంటిఇంటి ప్రచారం నిర్వహించారుఅనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పథకాల పేరిట మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె తెలిపారు అదేవిధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాయమాటలు చెప్పి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు అనంతరం ఆమె మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గం నుండి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రాంరెడ్డిని గెలిపించి మెదక్ గడ్డపై మరోసారి జెండా ఎగురవేద్దామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో గురుమూర్తి గౌడ్, సుంకర్ శివయ్య, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలుగజవాడ రాజేశ్వర్, భూమా గౌడ్, జాకీర్, రంగంపేట శీను, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారి బస్సు యాత్రకు బ్రేక్



జన సముద్రం న్యూస్ సైదా పూర్ మే2:48 గంటల పాటు నిషేధం విధించిన ఎలక్షన్ కమిషన్ చోటా బాయ్ కోరిన మేరకు కెసిఆర్ ని అదుపు చేసిన బడే బాయ్..పార్లమెంట్ ఎలక్షన్స్ లో భాగంగా బి ఆర్ ఎస్ అధినేత కెసిఆర్ యాత్రకు తెలంగాణలో బ్రేక్ పడింది..ప్రజల్లో అమాంతం అనూహ్య స్పందన వచ్చి సర్వేల్లో బిఆర్ ఎస్ పార్టీ ముందంజలో ఉన్నట్లు తెలవడంతో బీజేపీ కాంగ్రెస్ పార్టీలు కుమ్మకై కుట్రలుకు పాల్పడుతున్నారు అని గోడిశాల సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు అన్నారు..గొడిశాల గ్రామం లో బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో బి ఆర్ పార్టీ గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు



## ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

జన సముద్రం న్యూస్, మే 2, (పాపన్నపేట ) పాపన్నపేటలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పాపన్నపేటలో ఇంటింటి ప్రచారంలో భాగంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు గత ఎన్నికలకు ముందు రూ.4000 పెన్షన్ చేస్తామని కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీలు నెరవేర్చడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు అదేవిధంగా మెదక్ నియోజకవర్గం నుంచి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్ రామ్ రెడ్డి ని గెలిపించుకొని మరోసారి టిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, మాజీఉప సర్పంచ్ బాలరాజ్, సుంకరి శివయ్య, జకీర్, ఉప్పరి వెంకటేశం, మరియు బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



## కారు గుర్తుకు ఓటేయండి క్యామ మల్లేష్ ను గెలిపించండి

### మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

### జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్

తుంగతుర్తి ప్రతినిధి మే 2 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామంలో విస్తృత ప్రచారం చేశారు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆదేశాల మేరకు ఉదయం సాయంత్రం ప్రచారం చేస్తున్నారు ఈ ప్రచారంలో పాల్గొని మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య మరియు జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగడుతూ ప్రభుత్వం ఏర్పాటయినాలో నెలలు అయినా గాని ఇటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు అందలేదని తెలియజేశారు కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ అంతా శిష్యశ్యామలంగా ఉండేదని ఇప్పుడు ఎడారిగా మారిందని ఎద్దేవా చేశారు రేపు తుంగతుర్తి లో జరగబోయే భువనగిరి పార్లమెంటు కార్నర్ మీటింగ్ రోడ్ షో ను అందర%శీ% కలిసి విజయవంతం చేయాలని కోరారు ఈరోజు షో కు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మరియు మాజీ మంత్రి

# కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైంది

### బిఆర్ఎస్ బిజెపి పార్టీలు రెండవ స్థానం కోసం పోటీ పడుతున్నాయి

### కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారు

### ఆరు నూరైనా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుంది

### -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంలి



చొప్పదండి(జనసముద్రం న్యూస్):గంగాధర మండలం ర్యాలపల్లి ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డితో పాటు దాదాపు 200 మంది ఎమ్మెల్యే సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంగాధర మండలం మధురానగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చొప్పదండి ఎమ్మెల్యే సత్యం.. ఎమ్మెల్యే మాట్లడుతూ... కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైంది. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మకంతో ఉన్న ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలు రెండో స్థానం కోసం పోటీ పడవలసిందే. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో చొప్పదండి నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గాను తీర్చిదిద్దాము. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలకు సముచిత గౌరవాన్ని కల్పిస్తాం. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ వైస్ ఎంపీపీ రాజగోపాల్ రెడ్డి వెలిచాల తిర్మల్ రావు పడితపల్లి కిషన్ బుర్గు గంగన్న అట్లా శేఖర్ రెడ్డి కర్ణాకర్ కొల ప్రభాకర్ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు

### -పంపిణీ చేసిన వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది.



జనసముద్రం న్యూస్ కోహెడ మే 2: ( కోహెడ ప్రసాదరావు)సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తంగళ్ళపల్లి లో ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను గురువారం పంపిణీ చేశారు. గ్రామ శివారులో గల గుట్ట ప్రాంతంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు, ప్రభుత్వం, వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది, పనులు జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి, ఓ ఆర్ ఎస్, ప్యాకెట్లను కూలీలకు అందించారు. అనంతరం వైద్య సిబ్బంది కూలీలతో మాట్లాడుతూ, ఆరోగ్యపరమైన ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే తెలియజేయాలని సూచించారు.ఎండలు అధికమవుతున్న దృష్ట్యా ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలుగా నెత్తికి రుమాలు ధరించాలని నీటిని ఎక్కువగా త్రాగాలని, ఏమీ తినకుండా పని చేయకూడదని వివరించారు. ఉదయం వేళల్లో మాత్రమే పనిచేసే మధ్యాహ్నం కల్లా ఇంటికి చేరాలని ఎండ తీవ్రత గా ఉండే ఉదయం 10 నుండి సాయంత్రం మూడు గంటల వరకు బయటకు వెళ్ళరాదని వారు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ పని చేసుకోవాలని కూలీలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగిలితే వెంటనే ఏఎన్ఎం, ఆశాకార్యకర్తలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో:-ఆశా కార్యకర్తలు, మీర్జాపురం మమత, ఎర్రవెల్లి లక్ష్మి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.




## ఉపాధి హామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలి

### సూర్యాపేట జిల్లా అడిషనల్ పీడీ శిరీష

తుంగతుర్తి ప్రతినిధి మే 2 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనిలో భాగంగా ఎం ఐ ట్యాంక్ (కరివిరాల చెరువు) పని ప్రదేశాన్ని తనిఖీ చేసి ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా టెంటు మంచినీరు ఓఆర్ఎస్ ఫస్ట్ ఎయిడ్ కిట్స్ పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది రాష్ట్ర విజిలెన్స్ ఆఫీసర్ ఉష మాట్లాడుతూ... ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ తగలకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు అందుబాటులో టెంటు నీరు ఫస్ట్ ఎయిడ్ కిట్స్ ఉంచాలని తెలిపారు ఎండ తీవ్రత 46 డిగ్రీలు ఉన్నందున కూలీలు 7 గంటలకు వచ్చి 11 గంటలకు వెళ్లాల్సిందిగా తెలిపారు ఈ కార్యక్రమంలో... ఎంపీడీవో శేష కుమార్ ఎంపీ ఓ బీమ్ సింగ్ నాయక్ ఏ పీ ఓ ఆర్ కృష్ణయ్య ఈసీ టి ఏ కుంభం శ్రీను ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ పంచాయతీ కార్యదర్శి రమేష్ అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

### తాజా, మాజీ బుగ్గ తండా సర్పంచ్ పాప నాయక్ జన్మ దిన వేడుక

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే:2దేవరకొండపట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఎమ్మెల్యే నివాసం దగ్గర ఏర్పాటు చేసిన తాజా మాజీ సర్పంచ్ వాంకునావత్ పాపనాయక్ జన్మదిన వేడుకల్లో పాల్గొని,పాప నాయక్ ని ఆశీర్వదించి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అనంతరం ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మరియు ఉన్నత శిఖరాలను చేరాలని భవిష్యత్తులో ఇంకా మంచి పదవులు పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొర్ర రాంసింగ్ నాయక్,ఎంపీటీసీ బిక్కు నాయక్, శ్రీనివాస్ రెడ్డి, భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మృతురాలు కు నివాళులర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సొల్లు బాబు

ఎల్కతుర్తి మే 2 జనసముద్రం న్యూస్ హుజురాబాద్ , ప్రభుత్వ విశ్రాంత ఉపాధ్యాయుడు చౌడ మల్ల సారయ్య సతీమణి సడమల్ల కృష్ణకుమారి, అనారోగ్యంతో ఆస్పత్రిలో మరణించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సొల్లు బాబు, నర్సింగం, సొల్లు సునీత, తదితరులు, సందర్శించి ఆమె పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి చేరిక

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు చొప్పదండి మండలంలోని చాకుంటా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెద్ది శంకర్ ను కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ అధ్యక్షుడు ముద్దంతిరుపతి గౌడ్. మండల ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్ నాయకులు పాల్గొన్నారు.



## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బిఆర్ఎస్ ముఖ్య నేతలతో సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా (మే.2)జనసముద్రం న్యూస్ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆలేరు నియోజకవర్గం బొమ్మలరామారం మండలంలో ముఖ్య నేతలతో సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్,మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్, స్థానిక ఎంపీపీ,జిల్లా నాయకులు మరియు మండల నాయకులు పాల్గొన్నారు.



## పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించిన పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్.

ఎల్కతుర్తి మే 2 జన సముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలంలోని చింతలపల్లి గ్రామంలో వాలి పాషా పాషా తండ్రి అయినా మహమ్మద్ ఫకీర్ బుధవారం రోజున మరణించడంతో విషయం తెలుసుకున్న పొన్నం యువసేన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్. వారి మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పొన్నం యువసేన తంగళ్ళపల్లి రమేష్. ఈ కార్యక్రమంలో చింతలపల్లి మాజీ సర్పంచ్ అడ్డూరి కొమురయ్య బొంకురి ఐలయ్యమండల సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ గొల్లమందల చరణ్ అల్లకొండ మహేష్ బొంకూరి బాలు అడ్డూరి బాబు గొల్లమందల సౌరి డుకిరే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ గుడికి దండం పెట్టి ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పెద్దమ్మ గుడికి దండం పెట్టి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం,మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే రసూల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు,మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్తయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏనుగుల నరసింహ,మాడుగుల బిక్షపతి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజమూరు శ్రీను,కాడిగల రవి,ఇంజమూరి శివయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.



## లయన్ క్లబ్ మిత్ర సభ్యులసేవ అభినందనీయం

### తమ ఇంటి శుభకార్యాలు పేద లతో పంచుకొని వారికి ఒక పూట భోజనం పెట్టాలనే తృప్తి

### పేద కుటుంబాలను ఆదుకోవాలని నెలకు సరిపడే నిత్యావసర సరుకులు అందజేస్తున్న సభ్యులు

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :2 లయన్స్ క్లబ్ అఫ్ దేవరకొండ మిత్ర సభ్యులు లయన్స్ చేపూరి మధుసూదనా చారి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారు ఒక బీద వృద్దురాలు కుటుంబమునకు 25 కిలోల బియ్యం మరియు నిత్యావసరం సరుకులు అందజేసినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ అంకం చంద్రమౌళి, కార్యదర్శి లయన్ కూరెళ్ల కృష్ణాచారి, కోశాధికారి లయన్ మాకం మహేష్, స్థానికులు చారి మరియు వృద్దురాలి కుటుంబ సభ్యులు పాలుగోన్నారుఈ సందర్భంగా సహాయం పొందిన అమ్మ దాతను. శతమానం భవతి అని దీవించారు.లయన్ అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి పెళ్లిరోజు శు భాకాంక్షలు. తెలియజేసి అడగగానే కాదనకుండా సహాయం అందజేసిన లయన్ దంపతులకు. ధన్యవాదములు, శుభాకాంక్షలు తెలియజేసినారు



## వాహనాల తనిఖీలు నిర్వహించిన పోలీసులు

యాదాద్రి భువనగిరి జిల్లా మే.2,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిఐ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు.పట్టణ పరిధిలోని పాత బస్టాండ్ సమీపాన వరంగల్ హైదరాబాద్ ప్రధాన రహదారిపై ఈ వాహనాల తనిఖీలు చేపట్టారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కోరారు.ఎవరైనా నియమ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు వాహనాలకు సరైన నెంబర్ ప్లేట్లు బిగించుకొని ప్రయాణించాలని కోరారు.

# జోరుగా ఎన్నికల ప్రచారం

### ప్రచారంలోఅభ్యర్థుల కుటుంబ సభ్యులు

### -ఇంటింటికి వెళ్లి ప్రచారం



జన సముద్రం న్యూస్ కోహెడ, మే 2:(కోహెడ ప్రసాదరావు)పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. మే 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా అభ్యర్థులు తమ ప్రచారం జోరు పెంచుతున్నారు. మొదట రోడ్డు షోలు కార్నర్ మీటింగ్ లకు పరిమితమైన అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకొని ఓట్లను అభ్యర్థిస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ పార్టీ నుండి వెలిచాల రాజేంద్ర రావు, భారతీయ జనతా పార్టీ నుండి ప్రస్తుత లోక్సభ సభ్యులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బండి సంజయ్, బి.ఆర్.ఎస్. నుండి మాజీ ఎంపీ వినోద్ కుమార్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి గతంలో ఇక్కడ ఎంపీగా పనిచేసిన పొన్నం ప్రభాకర్ ప్రస్తుతం హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా రవాణా శాఖ మంత్రిగా పనిచేస్తున్న నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి అహర్నిశలు కృషి



చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తదితరులు కరీంనగర్లో మకాం వేసి పార్టీ అభ్యర్థి కోసం కృషి చేస్తున్నారు. అలాగే వెలిచాలా రాజేంద్ర రావు కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారహోరును పెంచారు. బిజెపి అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారాన్ని ఉధృతం చేసి గడపగడపకు వెళ్లి సంజయ్ గెలుపు కోసం కృషి చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాజీ ఎంపీ వినోద్ కుమార్ గెలుపు కోసం ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్నారు. హుస్నాబాద్ శాసనసభ నియోజకవర్గంలోని మండలాల్లో అభ్యర్థుల ప్రచారం జోరు పెరిగింది. ఉదయం సాయంత్రం వేళల్లో ఇంటింటికి వెళ్లి అభ్యర్థులు, కార్యకర్తలు నాయకులు కుటుంబ సభ్యులు ఓట్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే ఆరోపణలు ప్రత్యారోపణలతో అభ్యర్థులు పత్రికా సమావేశాల నిర్వహిస్తూ తన గెలుపు కోసం కృషి చేస్తున్నారు. ఏది ఏమైనా గ్రామస్థాయిలో ఒకవైపు మండుతున్నఎండలు, మరోవైపు ఎన్నికల జోరు తో ఎన్నికల వాతావరణం సైతం వేడెక్కుతున్నది.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాన్స్, కరాటే ఉచిత సమ్మర్ క్యాంపులు ప్రారంభం

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే :2దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనము నందు ఉదయం 11 గంటలకు ఉచిత సమ్మర్ క్యాంపు లను అధ్యక్షుడు ఎన్ వి టి, నెలవలపల్లి మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్,పీ జే శాంసన్ మరియు సభ్యులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ కళాకారులకు క్రీడాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని. సమాజ సేవలో ముందుంటుందని ఈ సందర్భంగా వారు చెబుతూ విద్యార్థులు మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలంటే క్రీడలు ఎంతో అవసరమని, అలాగే ముఖ్యంగా ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కోసం సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని, ఈ సందర్భంగా వారు అన్నారు. ఈరోజు దాదాపు డాన్స్ లో కరాటే తో కలిపి 80 నుంచి 90 మంది విద్యార్థులు జాయిన్ కావడం జరిగిందని తెలియజేశారు. నెల్వలపల్లి మాజీ సర్పంచి శ్రీనివాస్ రెడ్డి గారు కరాటే కిట్టుకు 10,116 రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ళ శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, రాపోలు నిరంజన్, పంతుల నాయక్, తాళ్ల సురేష్, రాజ్ కుమార్ రెడ్డి, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్, వస్కుల కృష్ణయ్య, సలేశ్వర్ యాదవ్, రంజాన్




బేగ్, శేఖర్, జి శేఖర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, త్రివేణి, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, హనుమంతు సాయి, ప్రసన్న, బాలాజీ, పవన్, సైదులు, రాజు, రఫీ, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కరువు కష్టాలకు కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం

ఎల్కతుర్తి: మే 2 జనసముద్రం న్యూస్హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గ్రామం లోని బి ఆర్ ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను అతి కొద్ది రోజులలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో బోయినిపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి లక్ష మెజార్టీతో గెలిపించాలని ఇంటింట ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ మండల నాయకులు ఈ సందర్భంగా ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు జంగం రాజు వోడితల యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు గౌడిశాల శ్రీకాంత్ (చిట్టి గౌడ్) ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కరువు కష్టాలకు మోసపూరితలకు కేరాఫ్ ని గతి కొద్ది రోజుల క్రితం జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో గ్యారెంటీ ల పేరుతో గారడీ చేసి ప్రజలను యావత్ తెలంగాణ లోకాన్ని మోసం చేసి అధికార పీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వము. వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నటువంటి విషయాన్ని మరిచి పార్లమెంట్ ఎన్నికలలో మరోసారి మోసపూరితమైన హామీలతో లబ్ధి పొందాలని ఉద్దేశంతో ఆగస్టు 15వ తారీఖున 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తానని మరోసారి రైతులను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నారని. ఇచ్చిన హామీలకే దిక్కులేదు కానీ రెండు లక్షల రుణమాఫీతో మరో గ్యారెంటీ అంటూ గారెడితో వేషాలు వేస్తుందని ప్రజలంతా ముక్తకంఠంతో కొద్దిరోజుల వ్యవధిలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను రాష్ట్రవ్యాప్తంగా గెలిపించాలని అదేవిధంగా కరీంనగర్ జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసినటువంటి బి.ఆర్.ఎస్ బలపరిచిన అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వము రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు రహస్యంగాను అలైబలై చేసుకుంటాయి



తెరమీదకి మాత్రమే విమర్శలు చేసుకుంటాయని అటువంటి గ్యారెంటీలతో మోసం చేసే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాముడు మరియు అక్షింతల పేరుతో మత విధ్వంశాలకు తెర లేపుతున్నటువంటి బిజెపి మరియు కాంగ్రెస్ రెండు జాతీయ పార్టీలను పాతాళానికి తొక్కి ఓటుతో బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా యావత్ ప్రజానీకానికి పిలుపునిచ్చినారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగం రాజు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షుడు గౌడిశాల వినయ్ కుమార్ గౌడ్ , అల్లకొండ రాజు, వెంకటేశ్ యాదవ్, కోరే రాజకుమార్, చిట్టి గౌడ్, యూత్ అధ్యక్షుడు వంచనగిరి స్వామి,అంబాల సుమన్, తూర్పటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరికా బలరామ్ నాయక్ కే మా మద్దతు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 2 డిసిసి ఆఫీసులో మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి మద్దతు తెలిపారు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దళితరత్న కామ సంజీవరావు ఈ విధంగా సంజీవరావు మాట్లాడుతూ ...కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలను చేరదీసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల, అందరిని ఏకతాటిగా చేసి బీదవారిని గుర్తించి న్యాయం చేసినా ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అటువంటి పార్టీ కేంద్రంలో రావాలంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాలందరూ కూడా స్వచ్ఛందంగా మద్దతు తెలిపి ఓట్లు వేసి గెలిపించాలని, ఎందుకంటే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రాల్లో వస్తనే ఈ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం బతికింటుదని,స్పష్టంగా తెలియడం జరిగింది. కామ సంజీవ్ రావు కేంద్రంలో బిజెపి పార్టీ చేస్తున్న నియంతన పరిపాలన నశించి పోవాలని ఎస్సీలకు, ఎస్టీలకు రిజర్వేషన్ కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అటువంటి పార్టీ గెలిస్తే, రిజర్వేషన్ ఉంటాయని గెలవకుంటే మాత్రం దేశానికి ముప్పుగా కాస్తున్న బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్ తీసి రద్దు చేస్తారని ఎవరు కూడా బిజెపికి పార్టీ ఓటు వేయొద్దని చెప్పడం జరిగింది కామ సంజీరావు...అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ యొక్క కార్యక్రమంలోముఖ్య అతిథులుగా...డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ రెడ్డిమహబూబాబాద్ శాసనసభ్యులు , డా,,



భూక్యా మురళి నాయక్ పాల్గొనగా..వారితో పాటు, టి పి సి సి అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్ చందర్ టిపిసిసి మెంబర్ దస్రు నాయక్మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలీల్ టిపిసిసి ఓబీసీ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసుఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రజినీకాంత్నాయకులూ నర్సింగ శ్రీనివాస్,అంబేద్కర్ యువజన సంఘంనాయకులు,బాబు రావు,తప్పెట్ల తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ గెలుపు ఖాయం

తొగరు శివకృష్ణ జన సముద్రం న్యూస్ హైదరాబాద్ మే 2 కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ గెలుపు ఖాయమని హుజూరాబాద్ బి ఆర్ ఎస్ యూత్ నియోజక వర్గ ఇంచార్జ్ తొగరు శివకృష్ణ ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం %టతీశీఎ%లో జరగబోయే ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నారని రాష్ట్రమంతటా కూడా మెజారిటీ స్థానాల్లో విజయం సాధించి మరోసారి గులాబీ డంకా మోగిస్తుందని అన్నారు.వినోద్ కుమార్ గారు చదువుకున్న వ్యక్తి,,ప్రజా సమస్యల పైన అనునిత్యం పోరాటం చేసే ఉద్యమ నేత ,పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకునే గొప్ప వ్యక్తి. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుక గా కొట్లాడి నిధులు తీసుకొచ్చి మన ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని ప్రజలు భావిస్తున్నారు.. వినోదన్న కు వస్తున్న జనాదరణ ను తట్టుకోలేక ఈ రోజు బీజేపీ,కాంగ్రెస్ పార్టీ లు కుట్రపూరితంగా గులాబీ బాస్ కేసీఆర్ గారి జమ్మికుంట రోడ్ షో ను అడ్డుకున్నప్పటికీ అంతకు రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కార్యకర్తలు గడప గడప ప్రచారాలు చేయడం జరుగుతుందన్నారు.మోసపూరిత గారంటీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు,,దేవుడి పేరు తో ఓట్లు అడిగి అభివృద్ధి మొహం చూడని బండి సంజయ్ కు ప్రజలు బుద్ది చెప్పబోతున్నారని,,,2 లక్షల పై చిలుకు మెజారిటీ తో వినోదన్న విజయ భేరి మోగిస్తారనీ అంచనాప్రాయంగా చెప్పడం జరిగింది.





## పేరుకే పెద్ద ఆసుపత్రి

## పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ మే 2:ఒకపక్క ఆరోగ్యశాఖ మంత్రివర్యులు గవర్నమెంట్ హాస్పిటల్ లకు అన్ని రకాల మిషన్ బెడ్స్ మెడిసిన్స్ డాక్టర్లను అరెంజ్ చేసినాము అని చెప్తున్నారు కానీ పేద ప్రజలు జ్వరంతో బిపితో షుగర్ తో వివిధ రకాల రోగాలతో గవర్నమెంట్ హాస్పిటల్ కు వెళ్లి ఓపి చిట్టి తీసుకొని డాక్టర్ దగ్గరికి వెళ్ళగానే ఏవో నాలుగు గోళీలు 30 రోజులకు రాస్తాడు కానీ ఫార్మాసి దగ్గర 10 టాబ్లెట్లు ఇస్తారు అదేంటి అని అడుగుతే స్టాక్ లేదు మేమేం చేస్తాం అంటారు ఈ పది రోజులకు పేషెంట్ మళ్లి హాస్పిటల్ కి వెళ్లి ఓబి చిట్టి తీసుకొని మళ్లీ లైన్లో నాన్న తంటాలు పడి డాక్టర్ దగ్గరికి వెళ్లి మందులు రాపించుకొని మళ్లీ వెళ్తే మళ్లీ ఫార్మసీలో అదే 10 టాబ్లెట్లు ఇచ్చి సేమ్ డైలాగ్ చెప్తారు దీంతో పేషెంట్లు నానా ఇబ్బందులు పడుతున్నారు ఈ తతంగం అంతా హుజురాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్లో జరుగుతుంది కావున ఈ హాస్పిటల్ కి సంబంధించిన మంత్రివర్యులు చర్య తీసుకుని ఈ సమస్యను తీర్చగలరని పేద పేషెంట్లు కోరుచున్నారు..





## పదవ ఫలితాల్లో శ్రీ రామకృష్ణ విద్యాలయం విజయకేతనం

యాదాద్రి భువనగిరి జిల్లా (02)జనసముద్రం న్యూస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బోర్డ్ ఆఫ్ సెకండరీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ఆలేరు పట్టణంలో శ్రీ రామకృష్ణ విద్యాలయం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.2023 -24 విద్య సంవత్సరపు పదవ తరగతి ఫలితాల్లో శ్రీ రామకృష్ణ విద్యాలయం చెందిన విద్యార్థులు 100% ఫలితాలు సాధించింది, ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల కరస్పాండెంట్ బండి రాజుల శంకర్ తెలిపారు.దొంతిరి శివ కార్తీక్ రెడ్డి 10 జీపేఏ సాధించారాని,అలాగే పది మంది విద్యార్థులు 9.0 జిపిఏ పైగా సాధించారని పాఠశాల కరస్పాండెంట్ బండిరాజుల శంకర్ తెలిపారు.పది ఫలితాలు అత్యంత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాధికారి డాక్టర్ కే నారాయణరెడ్డి,10 జిపిఏ సాధించిన దొంతిరి కార్తీక్ రెడ్డిని శాలువాతో సత్కరించి,50 వేల రూపాయల నగదును వారి చేతుల మీద అందజేశారు, అనంతరం విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఆవరణంలో జరిగిన ప్రత్యేక అభినందన సభలో పాఠశాల చైర్మన్ బండి రాజుల శంకర్ విద్యార్థులకు సన్మానించి మెమంటూ అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ మాట్లాడితే అబద్ధాలు తప్ప

## నిజాలు ఉండవు ఎమ్మెల్యే డా,, భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 2 స్థానిక ఎమ్మెల్యే డా,, భూక్యా మురళి నాయక్ క్యాంప్ ఆఫీస్ లో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ప్రచారం నిమిత్తం మహబూబాబాద్ కు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఎప్పుడు చూసినా నోటీ నుండి అన్ని అబద్ధాలే వస్తాయని ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గాని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సైనికులు గాని ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి గాని మహబూబాబాద్ జిల్లాను తీసేస్తా అని చెప్పి ఏడ కూడా ప్రచారం చేయలేదు అని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనే దుష్ప్రచారం చేసే కేసిఆర్ నోరు అదుపు పెట్టుకోనీ మాట్లాడితే మంచిది అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చే ఆదరణ చూడలేక, ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం పైన బురద, చాల్లటానికే నీతిమాలిన రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.. కెసిఆర్ పై ఎమ్మెల్యే డా,, మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించినా కార్యక్రమంలోడీసీసీ అధ్యక్షులు జెన్నరెడ్డి భరత్ చందర్ రెడ్డి టిపిసిసిఅధికార ప్రతినిధి లిచుక్కల ఉదయ్ చందర్,అర్బన్ అధ్యక్షలు ఘణపురపు అంజయ్యమైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలీల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవ పెద్దిరమేశ్ చందర్ రెడ్డి టి పి సి సి మెంబర్ దాస్య నాయక్ వార్డ్ కౌన్సిలర్ పోతురాజు, ఎస్ టి సెల్ అధ్యక్షులు బోడ రవి, మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చదువులో మెరిసిన అణిముత్యాలు దేవర కొండ కు వన్నె తెచ్చినచదువుల తల్లులు

### పదవ తరగతి లో పదికి పది

### మధ్య తరగతి పుట్టిన మట్టిలో మాణిక్యాలుజి





బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సీ 10 జి పీ ఏ, ఇంటర్మీడియట్ లో ద్వితీయ సంవత్సరం లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా సన్మానం దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సీ ఫలితాలలో 10 జి పీ ఏ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన వారికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ తిమ్మాపురం చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్, స్థానిక కౌన్సిలర్ కొండ్ర మల్లేశ్వరి పాల్గొని అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వెనకబడ్డ ప్రాంతంలో మధ్యతరగతి నిరుపేద కుటుంబాల నుంచి వచ్చి సాధారణ మైనటువంటి స్కూల్లో కళాశాలలో చదివి రాష్ట్రస్థాయిలో అత్యున్నత ప్రతిభ కనపరచడం గర్వకారణం అని కొనియాడారు .ముందు ముందు అనేక ఉన్నత చదువులు చదివి సమాజానికి,సంఘానికి, సమాజ శ్రేయస్సుకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి సంఘానికి, సమాజానికి ప్రతిభావంతులుగా పేరుగాంచాలని కొనియాడారు. ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులు సన్మానం పొందిన వారిలో టి. హఫసా తబస్సుమ్ 982/1000 ( బైపిసి), వి. శ్రీ వసుద 962/1000(ఎంపీసీ), కె. తనుశ్రీ 843/1000(ఎం ఈ సీ)భవిత కాలేజ్,పీ.పూజిత 975/1000(సి ఎస్సీ) ఏ. మేఘన 944/1000(ఎంపీసీ), టి. శ్రావణి 941/1000(హెచ్ ఈ సి), జి.శివాని 927/1000(ఓ ఏ) ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల,10 జి పీ ఏ సన్మాన గ్రహీతలు ఏ. రిషిత(టి ఎస్ డబ్లూ ఆర్ ఎస్ జే జి) కొండమల్లేపల్లి, జి. మనస్విని, వేణు గుండబోయిన( ఎస్ పి ఆర్)దేవరకొండ, అయేషా సిద్ధిఖ,అయేషా అంజూమ్, పి.అక్షయ ( కృష్ణవేణి టాలెంట్ స్కూల్)దేవరకొండ,ఎన్. నక్షత్ర రాథోడ్ ( బ్రిలియంట్ )దేవరకొండ,కె.కావేరి, ఎన్. సోనియా, యం. సౌందర్య, ఎస్. స్పందన (టి టీ డబ్లు యు అర్ జే సి జి) సి ఓ ఈ దేవరకొండ, ఎన్. జీవన్ ( జడ్పీహెచ్ఎస్ స్కూల్ బాయ్స్ )దేవరకొండ, ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు చోల్లేటి భాస్కరాచారి, రాచమల్ల నాగయ్య, ఎన్ వి టి, కూరెళ్ళ కృష్ణమాచారి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం లింగయ్య, అంకం చంద్రమౌళి, యేకుల సురేష్, బుచ్చయ్య, ఇరగదిండ్ల కృష్ణ,కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ సీ.రాజ్ కుమార్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, కళాశాల మరియు పాఠశాల సిబ్బంది, పేరెంట్స్, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికల పోలింగ్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ 2 మే లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు.గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి పాల్గొనగా, మహబూబాబాద్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అద్వైత కుమార్ సింగ్, ప్రధాన పరిశీలకులు రచిత్ రాజ్, వ్యయ పరిశీలకులు రమకాంత దృపాటి ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్, అదనపు సహాయ రిటర్నింగ్ అధికారి యం. డేవిడ్ లతో కలిసి పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.అదనపు బ్యాలెట్ యూనిట్ల



ఎఫ్.ఎల్.సి, ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, వంద శాతం ప్రతి ఓటరుకు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ చేయాలని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలన్నారు.సి విజల్ యాప్ ను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకుని వెళ్ళాలని తెలిపారు.

# ఎన్డీఏ కూటమి, సహకారముతో... రైల్వే కోడూరులో... "జనసేన జెండా'...ఎగరవేయడం ఖాయం

### నియోజకవర్గంలో ఉన్నటువంటి..." రాజకీయ సహోదరులు".. ఉమ్మడి కార్యకర్తలు ,సహకారంతో!! కలిసికట్టుగా "జనసేన జెండాని"... ఎగం వేస్తాం అంటున్న ఇన్చార్జి ముక్కరూపానంద రెడ్డి





అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ న్యూస్ రిపోర్టర్. :- మే 2 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా, రాజంపేట పట్టణం జనసేన పార్టీ కార్యాలయం లో నేడు గురువారం పుల్లంపేట మండలం లోని టీడీపీ, జనసేనా, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తొ సమావేశం జరిగింది. జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో రైల్వే కోడూరు నియోజకవర్గంలో జనసేన జెండా ఎగరవేయడం ఖాయమని యల్లటూరు శ్రీనివాస్ రాజు మరియు ముక్కారూపానంద రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పుల్లంపేట మండలానికి చెందిన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్, పుల్లంపేట మాజీ జెడ్పీటీసీ నూకల రమేష్ బాబు గారు ,మాజీ ఎం.పి.పి అధ్యక్షురాలు కాటబత్తిన నరసమ్మ మరియు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై మండలంలో ప్రస్తుతం నాయకుల మధ్య సమన్వయం లేదని వారందరినీ ఏకతాటిపై తెచ్చి ఎన్డీఏ కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ ని గెలిపించాలని వారు విన్నవించారు.నాయకులందరికీ భవిష్యత్తులో సమన్యాయం చేస్తానని ముక్కారూపానంద రెడ్డి ప్రజా ప్రతినిధులకు హామీ ఇచ్చారు. రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని మరియు రైల్వే కోడూరు అసెంబ్లీ అభ్యర్థి అరవ శ్రీధర్ ని అందరి కృషితో గెలిపించుకోవాలని నాయకులను జి.ఎన్.నాయుడు కోరారని నూకల రమేష్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేరెడ్డి జయరామకృష్ణ రెడ్డి (అనంతంపల్లె సర్పంచ్), రాంపిచర్ల మురళి(మాజీ సర్పంచ్ రెడ్డిపల్లె), నూకల వెంకటేష్ (మాజీ సర్పంచ్, కొత్తపేట), కాట బత్తిన సుబ్బారాయుడు (మాజీ ఎం.పి.టి.సి.కొత్తపేట), గెండికోట రామకృష్ణ (మాజీ సర్పంచ్ పుత్తనవారిపల్లె,మండల బిజెపి ప్రెసిడెంట్), సిద్దవటం సుబ్బారాయుడు (మాజీ సర్పంచ్, వత్తలూరు), భీమిశెట్టి యల్లమ్మ(మాజీ ఎంపి.టీ.సి కొత్తపేట) ,నూకల మాదవి (మాజీ సర్పంచ్ పుల్లంపేట) , ముద్దా సుబ్బారెడ్డి(మాజీ సర్పంచ్ అనంతసముద్రం), పేటగారి వెంకటయ్య(మాజీ ఎం.పి.టి.సి,మాజీ సర్పంచ్ టి.కమ్మపల్లె), పాలూరు చెంగల్ రాయుడు(మాజీ ఎంపిటిసి పివిజి పల్లె), దేశబోయన సిద్దమ్మ(మాజూ సర్పంచ్ పివిజి పల్లె), పెరిమాల సుబ్బరాయుడు (మాజీ సర్పంచ్ రామసముద్రం), బొమ్ము సుబ్బరాయుడు(మాజీ ఉప సర్పంచ్ అనంతయ్య గారిపల్లె), అవ్వారు రామనారాయణ(మాజీ ఉపసర్పంచ్ గారాలమడుగు), డాక్టర్ నూకల పనీష్ కుమార్(మాజీ ప్రిన్సిపాల్ డిగ్రీ కాలేజ్),వల్లపురెడ్డి చెన్నకేశవ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు, యన్.కృష్ణా రెడ్డి,వెంకటసుబ్బయ్య యాదవ్,ముద్దాగంగిరెడ్డి,వెంకటసుబ్బయ్య, పేటగారి రమణ, ఎ.గురుమూర్తి, ఎ.కృష్ణ, జనసేన నాయకులు వర్దన్నగారి ప్రసాద్,నజీబ్, సంధా లక్ష్మీ నరసయ్య, పసుపులేటి రవి, బుశెట్టి సుందరరామయ్య, గాజుల సుబ్రమణ్యం,గుత్తి చలపతి,కుప్పాల మల్లికార్జున, గుత్తి నారాయణ, యనమల సుబ్బయ్య,పెరుగు సాంబయ్య,ఆలూరు నాగరాజు,లింగొట్ల లక్ష్మయ్య,దిగదార్ల చెంగల్ రాయుడు,బాలకృష్ణ రెడ్డి, కొన్నూతల సుబ్రమణ్యం, లకిడి శివరామరాజు,జంగం శ్రీనివాసులు,మదనపల్లె రవి ఆర్ వడ్డేపల్లి, జోగినేని వెంకటసుబ్బయ్య, ముడియం సిద్దయ్య స్దానిక నేతలు మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసిన ఎన్నికల పరిశీలకులు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 2 ఏలూరు,మే, 02....సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏలూరు జిల్లాలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతి తో కలిసి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు డా. కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ. రామన్ స్థానిక సర్. సిఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. సార్వత్రిక ఎన్నికలు సంబంధించి జిల్లాలోని ఒక పార్లమెంట్, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాల బ్లాక్ లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కౌంటింగ్ ఏర్పాట్ల నిర్వహణను పరిశీలకులకు కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వివరించారు. ఈ పరిశీలనలో భాగంగా స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాలు పరిశీలించారు. కౌంటింగ్ హాలులో ఓట్ల లెక్కింపు అనువైన సౌకర్యాలు ఉన్నదీ లేనిదీ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ ల ప్రక్కనే ఓట్ల లెక్కింపు కేంద్రం ఉండేటట్లు జాగ్రత్తలు పాటించామని కలెక్టర్ వివరించారు. లెక్కింపు టేబుల్స్ , పోలింగ్ ఏజెంట్లు వచ్చే మార్గం , చుట్టు ప్రక్కల శాంతి భద్రత పరిరక్షణ చర్యలు గురించి కలెక్టర్ పరిశీలకులకు తెలిపారు. బస్సు రూట్లు, వాహన పార్కింగ్, పోలింగ్ సామాగ్రిని తీసుకునే స్టాల్స్, బ్యాలెట్ బాక్సులు, ఈవిఎంలు భద్రపరచు స్ట్రాంగ్ రూమ్ లు, మైక్రో అబ్జర్వర్లు వేచివుండు గదులు, భోజన స్టాల్స్ , కౌంటంగ్ హాలులో సిసి కెమేరాల ఏర్పాట్లు, మీడియా సెంటర్ ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్స్ కౌంటింగ్ హాలు, కౌంటింగ్ హాలులో ఆర్వోలువుండు స్థలం, రిజల్ట్ బోర్డు ఏర్పాటు, పోలీస్ కంట్రోల్ రూమ్, తదితర ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలకులకు చూపించి



వివరించడం జరిగింది. అనంతరం పరిశీలకులు కౌంటింగ్ కేంద్రం నిర్వహణ పై సంతృప్తిని వెలిబుచ్చారు. డిఆర్ఓ డి. పుష్పమణి, డిఎస్పీ శ్రీనివాస్, జిల్లాలోని నియోజకవర్గ ఆర్వోలు, ఎ ఆర్వోలు, ఎడి సర్వే పి. లక్ష్మణరావు, కలెక్టరేట్ ఏవో కాశీ విశ్వేశ్వరరావు, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.



## మానవత్వం చాటుకున్న జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు రాజు యాదవ్

మహబూబాబాద్ జిల్లా న్యూస్ మే 1 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కెసిఆర్ రోడ్ షో సందర్భంగా గార్ల మండలం నుంచి ఆటో ద్వారా వచ్చి రోడ్ షో అయిపోయిన తర్వాత తిరుగు ప్రయాణంలో ఆటోకి కుక్క అడ్డు వచ్చి తీవ్ర గాయాల తో ఉన్నటువంటి హైమావతి, వంగలక్ష్మి, ఉమా ,మాధురి, అనసూర్య లను విషయం తెలిసిన వెంటనే యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు యాదవ్ మరియు బారాస మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ వారిని మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స అని అందించడం జరుగుతుంది విషయం తెలిసిన వెంటనే ఎంపీ కవిత ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హరి సింగ్ నాయక్ వచ్చి వారిని పరామర్శించి ధైర్యం చెప్పడం జరిగింది మెరుగైన చికిత్స నిమిత్తం ధరణి హాస్పిటల్ కి తరలించాలని ఎంపీ కవిత చెప్పడం జరిగింది



## వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిన యాదవ్ కులానికి చెందిన 10 కుటుంబాలు

జనసముద్రంన్యూస్,మే 2, పల్నాడు జిల్లా, మాచెర్ల నియోజకవర్గం, మాచర్ల రూరల్, మండలం. తాళ్లపల్లి గ్రామంలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన 10 వైసీపీ కుటుంబాలు ఆ పార్టీని వీడి మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్ష్యంలో టీడీపీ లో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ టీడీపీ కండువాలు కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు.టీడీపీ లో చేరిన వారిలో పొదిల సైదులు,జింకల వెంకటేశ్వర్లు,యాంద్ర వెంకటేశ్వర్లు,యాంద్ర బుచ్చమ్మ,యాంద్ర వీరాస్వామియాంద్ర కోటేశ్వర రావు,యాంద్ర శ్రీనివాసరావు,చవకాల వెంకటేశ్వర్లు,యాంద్ర భాస్కర్,యాంద్ర నాగరాజు తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, టీడీపీ నాయకులు నడ్డి పెద్దిరాజు,చిల్లా గోవింద్ రాజు,సైదారావు,కొండ హుస్సేన్,బట్టు సత్యనారాయణ,పొదిల గోవిందు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్. మే 2, ఏలూరు జిల్లా,కొయ్యలగూడెం మండలంలో అంకాలగూడెంలో గ్రామంలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం. (టెన్నిస్ బాల్) క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం నుంచి ప్రారంభం అయ్యాయి. గంటా సూర్యచంద్రం మెమోరియల్ టోర్నమెంట్ పోటీలలో భాగంగా పదిహేనవ తేదీ ఫైనల్స్ పోటీలు నిర్వహించానున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయి లో పోటీలు నిర్వహణ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విన్నర్స్ జట్టుకు పదిహేను వేలరూపాయలు రన్నర్స్ చెట్టుకు పదివేల రూపాయలు తో పాటు క్రీడా ప్రోత్సాహక బహుమతులు పాల్గొన్న జట్లకు అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గంటా జానకి రమణ ల్యాండ్ మార్క్ ప్రాంగణంలో నిర్వహించే పోటీలలో పాల్గొనే జట్లు వెయ్యి రూపాయల ఎంట్రీ ఫీజు తో మూడో తేదీ లోగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి జట్టు పది ఓవర్ల చొప్పున ఆడాల్సి ఉందన్నారు. టోర్నమెంట్ పోటీలు నాకౌట్ పద్ధతిలో ఉంటాయని, పాల్గొనే జట్టు సభ్యులు ఒకే గ్రామానికి చెందిన వారై ఉండాలన్నారు. ఇతర వివరాలకు 95052 11122 నెంబర్ సంప్రదించాల్సిందిగా సూచించారు.



## జెండా చెట్టు బజార్ లో ప్రచారం నిర్వహించిన యెనుముల కేశవరెడ్డి

### చిరుమామిళ్ల మధు బాబు పఠాన్ బాబు ఖాన్

జనసముద్రంన్యూస్,మే2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. పట్టణంలోని జెండా చెట్టు బజార్ లో టీడీపీ నాయకులు చిరుమామిళ్ళ మధుబాబు,యెనుముల కేశవరెడ్డి మరియు పఠాన్ బాబు ఖాన్ మరియు కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. అలాగే తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ని మరియు ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అసమర్థ సీఎం-అహంకార ఎమ్మెల్యేను ఇంటికి పంపించే సమయం దగ్గర పడుతుంది: టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. మే.02 ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న రాము-జననీరాజనాల మధ్య జరుగుతున్న ప్రచారం. గుడ్లవల్లేరు మండలంలోని విస్తృతంగా పర్యటిస్తు-పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించిన రాము. డోకిపర్రు, మామిడికోళ్ల, కౌతవరం ఒకటో వార్డు, గుడ్లవల్లేరు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన వెనిగండ్ల. గ్రామాల్లోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు నివాళు లర్పిస్తూ-దేవాలయాల్లో పూజలు, చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన రాము. తమ సాంప్రదాయం ప్రకారం డోకిపర్రులో రాముని సత్కరించిన ముస్లిం మత పెద్దలు.సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను - గ్లాస్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన రాము. గ్రామ గ్రామాన మంగళహారతులు, పూలమాలలతో రామకు ఘన స్వాగతం పలికిన ప్రజానీకం.గుడివాడ నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలను నా జీవితంలో ఎన్నటికీ మరువనునా జీవన ప్రయాణమంత గుడివాడ ప్రజలతోనే సాగుతుంది ప్రచారంలో భాగంగా ప్రతి గ్రామ కూడలిలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న రాము.వెనిగండ్ల రాము పాయింట్స్అవినీతి, అహంకార గుడివాడ ఎమ్మెల్యేకు జూన్ 4 తర్వాత శంకరగిరి మాన్యాలే దిక్కు. అధికార మదంతో చేసిన భూ కబ్జాలన్నిటికి సమాధానం చెప్పితిరాలి.వైకాపా అధికారంలోకి రాకపోతే సంక్షేమ పథకాలన్నీ రద్దవుతాయని చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దు.ఒక చేత్తో రూ.వంద ఇచ్చి మరో చేత్తో రూ.వెయ్యి దోచేస్తున్న జగన్ మాయమాటలకు మోసపోవద్దు. ఐదేళ్లు ఏం చేశారు, ఇప్పుడొచ్చి రాబోయే ఐదేళ్లలో ఏదేదో చేస్తామని చెబుతున్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజల సమస్యల పరిష్కారానికి సమయం దొరకలేదా, అప్పుడేమైనా గుడ్డి గుర్రాలకి పళ్ళు తోముతున్నారా.



ఎన్డీఏ ప్రభుత్వంలో కూడా తాను ప్రజలతో కలిసే నడుస్తా, ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తా. ప్రజలు చేయవలసిందిగా ఒక్కటే చంద్రబాబుకు మద్దతుగా నిలిస్తు సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను, గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఎంపీగా వల్లభనేని బాలశౌరిను అఖండ మెజారిటీలతో గెలిపించాలి. ఎన్నికల ప్రచారంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ శాయన పుష్పవతి,డోకిపర్రు, మామిడికోళ్ల, కౌతవరం ఒకటో వార్డు, గుడ్లవల్లేరు మండలాల టిడిపి కమిటీ సభ్యులు,గుడివాడ నియోజకవర్గ కూటమి పార్టీల నాయకులు, తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముక్కారూపానంద రెడ్డి వారి కుటుంబం...!! రెండు సంవత్సరాల నుంచి “ఉపవాసం ఉండి” రాజకీయ యుద్ధం మొదలుపెట్టారు

**వీళ్ళ గెలుపును నియోజకవర్గంలో ఆపేవారు ఎవరైనా ఉన్నారా**

**ముక్కా వారి ఆడపడుచులు... ముగ్గురు!! అమ్మ కాళికాదేవి లాగా ... రిషిక రెడ్డి ఝాన్సీ లక్ష్మీబాయి లాగా... శిరీష రెడ్డి వీర వనిత, రుద్రమ్మ దేవి లాగా... ప్రచారంలో తిరగడం మొదలెట్టారు**

**ఈ త్రిమూర్తులను ఆపే శక్తి ఎవరికీ లేదు గెలుపే తథ్యం అంటూ..!! వేద పండితులు, నియోజకవర్గంలోని విశ్లేషకులు, చెప్పుకొచ్చారు**

**ఇంటింటి ప్రచారం తుఫానుల దూసుకుపోతున్న కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ఎన్నికల ప్రచారం**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ మే 2 జన సముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోఓబులవారిపల్లి మండలం లోని, చెన్నరాజుపోడు పంచాయితీలలో డోర్ టు డోర్ ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ని మరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరిన , ముక్కా రూపానంద రెడ్డి వారి సతిమణి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారు , మరియు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అరవ శ్రీధర్ పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో, కూటమి ముఖ్య నాయకులు, మండల నాయకులు బిజెపి, తెలుగుదేశం, జనసేన, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తండోపతండాలుగా పాల్గొన్నారు.ముక్కా రూపానంద రెడ్డి వారి, ఆధ్వర్యంలో పుల్లంపేట మండలం లో సుడిగాలి పర్యటన చేస్తున్న “ముక్కా రిషిక రెడ్డి” వారుపుల్లంపేట మండలం జాగువారిపల్లి పంచాయితీ,సాదువారిపల్లి,హరిజనవాడ,చెర్లోపల్లి,హరిజనవాడ,రైల్వే స్టేషన్ హరిజనవాడ, ప్రకాష్ నగర్ హెచ్ డి కాలనీ, జాగువారిపల్లి, రాజుగారిపల్లి, అనంతయ్యగారి పల్లి లో డోర్ టు డోర్, ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థి అరవ శ్రీధర్ ని మరియు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరిన టీడీపీ పార్టీ ఇంచార్జి, ముక్కా రూపానంద రెడ్డి వారి అన్నపూర్ణాదేవి వరలక్ష్మి వారి పెద్ద కోడలు” రిషిక రెడ్డి” వారు , ఈ కార్యక్రమంలో, పుల్లంపేట మండల కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు మండల నాయకులు గ్రామ ప్రజలు బిజెపి, టిడిపి, జనసేన, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు... పుల్లంపేట మండలంలో టిడిపిలో రిషిక రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచు చేరిక... (1).టీడీపీ పార్టీ లో చేరిన పుల్లంపేట మండలం జాగువారిల్లి పంచాయితీ సాదువారుపల్లి గ్రామ సర్పంచ్ రఘురామయ్య వారు .నాగేశ్వర్ నాయుడు, సుబ్బరాయుడు నాయుడు, సుదర్శన్ నాయుడు, అంజయ్య నాయుడు ఆరె సుధాకర్ నాయుడు,చంద్రశేఖర్ నాయుడు టికే. పద్మాకర్ రెడ్డి, శివరంగా రెడ్డి ప్రకాశం రెడ్డి, సురేందర్ రెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీ కండువా వేసుకొని ముక్కా రూపానంద రెడ్డి గారి పెద్ద కోడలు రిషిక రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది(2).అలాగే రాజుగారిపల్లి లో ముక్కా రిషిక రెడ్డి గారి ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ లో చేరిన,నాగ లక్ష్మీకర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల నాయకులు పల్గిన్నారు.చిట్వేల్ మండలంచిట్వేలు మండలం వివి కండ్రిక పంచాయతీ తురకపల్లిలో డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్న టిడిపి ఇంచార్జ్ ఒక్క రూపానంద రెడ్డి వారి నాయకత్వంలో “డేర్ అండ్ డైనమిక్ రెబల్ “తెలుగుదేశం యువ నాయకుడు ముక్క సాయి వికాస్ రెడ్డి వారి సతీమణి “ముక్కా శిరీష రెడ్డి వారు” పాల్గొనడం జరిగినది..ఈ కార్యక్రమానికి బిజెపి తెలుగుదేశం జనసేన కార్యకర్తలు నాయకులు గ్రామ ప్రజలు అశేష జన వాహినితో తండోపతండాలుగా అభిమానులు పల్లి జనాల రావడంతో ఉత్సాహం ఉరకలేసే విధంగా ప్రచారం సాగింది

# దెందులూరు సమగ్ర అభివృద్ధి చింతమనేనికే సాధ్యం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 2దెందులూరు నియోజక వర్గంలో వైకాపాను వీడిన కాపు సంక్షేమ సేన నాయకులు - చింతమనేని నాయకత్వంలో తెదేపాలో చేరికపెదవేగి, మే2: దెందులూరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలన్నా, నియోజక వర్గంలోని ప్రతి పేద కుటుంబానికి పార్టీలకు అతీతంగా సంక్షేమం అందాలన్నా అది కేవలం ప్రజా నాయకుడు అయిన చింతమనేని ప్రభాకర్ వల్లే సాధ్యం అని పలువురు కాపు సంక్షేమ సేన ఏలూరు జిల్లా నాయకులు తెలిపారు. వైసిపి పాలనలో దెందులూరు నియోజక వర్గంలో అవినీతి అక్రమాలతో పరిపాలన గాడి తప్పింది అని, ఆటు రాష్ట్రానికి, ఇటు దెందులూరుకి పునర్వైభవం రావాలంటే టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రావాలని , అందువల్లే తామంతా వైసిపి పార్టీని వీడి తెదేపాలో చేరుతున్నట్లు జిల్లా కాపు సంక్షేమ సేన సెక్రటరీ వీరంరెడ్డి రమేష్ నాయుడు తెలిపారు. ఆయనతో పాటు గుడిమెట్ల వెంకటేశ్వర రావు, బి.ఈస్వర లింగం, నౌడురి వెంకటేశ్వర రావు, నామాల నాగరాజు,, పంపాని శంకర్సహా పలువురు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా దుగ్గిరాలలో జరిగిన కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ గురువారం ఉదయం వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని చింతమనేని ప్రభాకర్ సూచించారు..ఈ కార్యక్రమంలో పెదవేగి



మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, టిడిపి నాయకులు కమ్మ శివరామకృష్ణ, ఏనుగు రామకృష్ణ,వాసా అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# దెందులూరు సమగ్ర అభివృద్ధి చింతమనేనికే సాధ్యం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 2 దెందులూరు నియోజక వర్గంలో వైకాపాను వీడిన కాపు సంక్షేమ సేన నాయకులు - చింతమనేని నాయకత్వంలో తెదేపాలో చేరికపెదవేగి, మే2: దెందులూరు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలన్నా, నియోజక వర్గంలోని ప్రతి పేద కుటుంబానికి పార్టీలకు అతీతంగా సంక్షేమం అందాలన్నా అది కేవలం ప్రజా నాయకుడు అయిన చింతమనేని ప్రభాకర్ వల్లే సాధ్యం అని పలువురు కాపు సంక్షేమ సేన ఏలూరు జిల్లా నాయకులు తెలిపారు. వైసిపి పాలనలో దెందులూరు నియోజక వర్గంలో అవినీతి అక్రమాలతో పరిపాలన గాడి తప్పింది అని, ఆటు రాష్ట్రానికి, ఇటు దెందులూరుకి పునర్వైభవం రావాలంటే టిడిపి జనసేన బిజెపి కూటమి అధికారంలోకి రావాలని , అందువల్లే తామంతా వైసిపి పార్టీని వీడి తెదేపాలో చేరుతున్నట్లు జిల్లా కాపు సంక్షేమ సేన సెక్రటరీ వీరంరెడ్డి రమేష్ నాయుడు తెలిపారు. ఆయనతో పాటు గుడిమెట్ల వెంకటేశ్వర రావు, బి.ఈస్వర లింగం, నౌడురి వెంకటేశ్వర రావు, నామాల నాగరాజు,, పంపాని శంకర్సహా పలువురు తెదేపాలో చేరారు. ఈ సందర్భంగా దుగ్గిరాలలో జరిగిన కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ గురువారం ఉదయం వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ



గెలుపు కోసం కృషి చేయాలని చింతమనేని ప్రభాకర్ సూచించారు..ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, టిడిపి నాయకులు కమ్మ శివరామకృష్ణ, ఏనుగు రామకృష్ణ,వాసా అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ ఆఫీసులో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన మేడే వేడుకలు

**ప్రపంచ కార్మికులారా ఏకంకండి ...పోరాడితే పోయేది ఏమి లేదు బానిస సంకెళ్లు తప్ప అన్నాడు ఆనాడు కార్ల మార్క్స్**

**మే డే 138వ దినోత్సవం సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే పతాకాన్ని ఆవిష్కరించిన**

**జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు**





జనసముద్రంన్యూస్, మే2, పల్నాడు జిల్లా, సీపిఐ పార్టీ ఆఫీసు, నర్సరావుపేట.ప్రపంచ కార్మికుల పర్వదినాన్ని పురస్కరించుకొని ఏఐటియుసి జెండాలను కార్మికులు పెద్ద ఎత్తున ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ఎన్నో సుదీర్ఘమైనటువంటి పోరాటాలు నిర్వహించి ప్రాణ త్యాగాలు చేసి బలిదానాలు చేసి సాధించుకున్నటువంటి కార్మిక చట్టాలను నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పార్లమెంట్లో తొలగించడానికి ఆయన వ్యతిరేకించారు. రానున్న కాలంలో కార్మికులందరూ ఒక తాటి మీదకు వచ్చి పెద్ద ఎత్తున పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి వైదన వెంకట్ తదితరులు మాట్లాడారు. అనంతరం కార్యాలయం వద్ద నుండి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో రైస్ మిల్ కార్మికులు ,ఆయిల్ మిల్ కార్మికులు, విద్యుత్ కార్మికులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు దాసరి వరహాలు , ఆర్.ఆ%శీ%జిరెడ్డి ,ఎస్కే చిన్న సైదా, ఈ హుస్సేన్, జమ్ముల వెంకటేశ్వర్లు, పి.ప్రసన్న కుమార్ , శ్రీనివాసరావు, శివ, కరిముల్లా, గుండాల హర్ష, పున్నయ్య, యాకోబు, అంకారావు, చంద్రపాల్, సిహెచ్. నాగేశ్వరావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్సీపీతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం





జనసముద్రం ప్రతినిధి, పెద్దకడుబూరు వైసిపితోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని యువనేత ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి అన్నారు. వైసిపి నాయకుల ఆధ్వర్యంలో గురువారం కంబాలదిన్నె గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు యువనేత ప్రదీప్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, ప్రతి ఇంటికి తిరుగుతూ, జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందాలని ఎంతో కృషి చేశారని అన్నారు. దేశంలోనే ఏ ఒక్క రాష్ట్రంలో లేని విధంగా పాలనా అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిది రాబోయే ఐదు సంవత్సరాలు మరో సారి ప్రభుత్వ పథకాలు మీ గడప దగ్గరకే రావాలంటే జగన్మోహన్ రెడ్డిని, మరోసారి గెలిపించుకుందామని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ని గెలిపించుకుంటేనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధిని గాలికి వదిలేసి జన్మభూమి కమిటీల ద్వారా దోచుకోవడం దాచుకోవడం మరియు తమకు సంబంధించిన వ్యక్తులకు మాత్రమే ప్రభుత్వం అందించే ఫలాలను దోచుకున్నారని అన్నారు. పేదవాడి ఇంటికి మళ్లీ పెత్తందార్ల అవసరం లేకుండా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని కంబాలదిన్నె గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర రెడ్డి, విజేందర్ రెడ్డి, రఘురామ్, గుడిసె శివన్న, హనుమపురం ఈరన్న, అల్లయ్య, జాము ముకయ్య,ఆంజనేయ, నరసన్న,చిన్న బీమా రాయుడు, బసప్ప, ఆర్లప్ప, ముక్కరన్న, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## 72 లో బూత్ లో జరిగిన ఇంటింటికి బాబు గారి సూపర్ సిక్స్ పథకాల ప్రచార కార్యక్రమం

జనసముద్రంన్యూస్, మే2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల టౌన్. పట్టణంలోని 72వ బూత్ పరిధిలో ఇంటింటికీ తిరిగి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ... తెలుగుదేశం పార్టీ,జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి యంఎల్ఏ అభ్యర్థి జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసినదిగా అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కనకంటి కోటేశ్వరరావు(బీజేపీ), సంబోజు వేణు, యాగంటి బాల ప్రతాప్, చీదెళ్ల ఆంజనేయులు, షేక్ ఫక్రుద్దీన్, శ్రీనివాస చారి మరియు తెలుగుదేశం పార్టీ మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



## సమస్య ఉందంటే నేను ఉన్న అంటున్నా దేవరకొండ ఎమ్మెల్యే నెనవత్ బాలు నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి మే:2నల్లగొండ జిల్లా చందంపేట మండలం పోల్య నాయక్ తండ గ్రామపంచాయతీలో రెండో వార్డ్ లో గత వారం రోజులు నుంచి విద్యుత్ ట్రాన్స్ఫారం 10 కెవి ఓవర్ లోడ్ తో, కరెంట్ అంతరాయం ఏర్పడింది. ఈ సమస్యని ఇస్లావత్ బాలొజి సర్పంచ్, రామావత్ కిషన్ బావోజి, రామావత్ శంకర్ , మన దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తో ఇట్టి విషయాలను చెప్పగా, ఈ మాటలన్నీ విన్న వెంటనే, కరెంట్ అధికారులతో ఎ డి, డి ఈ, ఏ ఈ తో ఫోన్లో మాట్లాడి పోల్య నాయక్ తండ గ్రామపంచాయతీ అంటేనే, ప్రత్యేకమైన శ్రద్ధ ఉన్న గ్రామపంచాయతీ, ఈ విద్యుత్ సమస్యను సాయంత్రం నాలుగు గంటల దాకా ఓవర్ లోడ్ ఉన్న 10 కెవి విద్యుత్ ట్రాన్స్ఫారం మార్చి ,25 కెవి ట్రాన్స్ఫారం వేయాలని, మరియు ఐదు పోల్స్ మందం విద్యుత్ వైర్లు వేయాలని అధికారులతో ఫోన్లో మాట్లాడడం జరిగిందితరువాత విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి 10 కెవి ట్రాన్స్ఫారం బదులుగా 25 కెవి ట్రాన్స్ఫారం అమర్చి కరెంట్ సరఫరా ఇచ్చినారు, పోల్య నాయక్ తండ గ్రామపంచాయతీని ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఈ సమస్యను వెంటనే స్పందించి పరిష్కారం చేసినందుకు పోల్య నాయక్ తండా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ , జాల నరసింహ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేసినారు



## 55వ బూత్ లో జరిగిన ఎన్నికల ప్రచారం

జనసముద్రంన్యూస్,మే2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. పట్టణంలోని 55వ బూత్ లో కోమటి వీరు ఆధ్వర్యంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమం సందర్భంగా ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ నిమ్మల శ్రీనివాసరావు అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.



## మెదక్ జిల్లా బీసీ అభివృద్ధి అధికారిగా మంగ నాగరాజు

జన సముద్రం న్యూస్,, మే 2, (మెదక్ ) మెదక్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి అధికారిగా మంగ నాగరాజు గౌడ్ గురువారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ జిల్లా అధికారిగా పనిచేస్తున్న శంకర్ పదవి విరమణ చేశారు సహాయ జిల్లా అధికారిగా మంగ నాగరాజు గౌడ కు పూర్తి జిల్లా అధికారిగా బాధ్యతలు ఇస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు దీంతో బాధ్యతలు చేపట్టిన నాగరాజు గౌడ్ వెంటనే కలెక్టర్ రాహుల్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు



## పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య నిజాభిషేకం

యాదాద్రి భువనగిరి జిల్లా మే.2,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట అనుబంధ దేవాలయమైన పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్య నిజాభిషేకం ఘనంగా నిర్వహించారు.సుప్రభాత సేవ అనంతరం బిందెతీర్థంతో గర్భాలయ ప్రదక్షిణ నిర్వహించి పంచామృతాలతో అభిషేకాలు,అర్చనలు నిర్వహించి మంగళ సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు,అర్చక బృందం,భక్తులు పాల్గొన్నారు.



## మాడుగుల లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జంగా కృష్ణమూర్తి

జనసముద్రంన్యూస్, మే2, పల్నాడు జిల్లా,గురజాల నియోజకవర్గం, గురజాల మండలం. మండలంలోని మాడుగుల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు ని మరియు నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ని అఖండ మెజారిటీతో గెలిపించాలని నరసరావుపేట పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు మాడుగుల పాల్గొన్నారు .



## రాజీనామా సమర్పించిన వాలంటేర్లు

### వాలంటేర్లు రాజీనామా

జన సముద్రం న్యూస్,మే2 పుల్లల చెరువు మండలంలోని శతకొడు సచివాలయ పరిధిలో పద్నాలుగు మంది వాలంటేర్లు గురువారం రాజీనామా చేశారు.తమ రాజీనామా లేఖలను పంచాయతీ కార్యదర్శి కి అందజేశారు.తాము స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. జగనన్న ను మళ్ళీ ముఖ్యమంత్రి ని చేయాటా నికి తాము సిద్ధమన్నారు.



## జగన్ గెలుపు కోసం వాలంటీర్లు రాజీనామా

ప్రకాశం జిల్లా కనిగిరి మండలం చల్లగిరిల్ల పంచాయితీకి చెందిన పలువురు వాలంటీర్లు రానున్న ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొనవలసిందిగా పాల్గొని జగన్ ని సీఎం చేయాలని వారు రాజీనామాన్ని ఎంపీడీవో గారికి అందజేశారు .వారిలో కర్నాటి లక్ష్మి, మాలపాటి తిరుపతయ్య ,కళ్యాణి, ప్రియాంక మరియు కోటిరెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు జగనన్న గెలిపించుకొని మళ్ళీ ఇంటింటికి పథకాలు అందిస్తామని తెలిపారు.



## ఓ ప్రైవేటు బస్సులు 2 కోట్ల 40లక్షలు దొరికాయి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ మే 02,ఈ రోజు ఉదయం గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జగన్నాధపురం ఏర్పాటుచేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో భారీగా పట్టుపడ్డ నగదు ఎటువంటి అనుమతులు లేకుండా సూట్ కేసులో తీసుకు వెళ్తున్న ఒక వ్యక్తి దగ్గర 2 కోట్ల 40 లక్షల రూపాయలు నగదును సీజ్ చేసిన గోపాలపురం ఎస్.ఐ కర్రీ.సతీష్



## దుర్గి లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కంభంపాటి అనిల్ కుమార్

జనసముద్రంన్యూస్,మే2, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, దుర్గి. మాచర్ల నియోజకవర్గ టీడీపీ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ దుర్గి లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ని, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ని సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.